

# పాప ఏమైంది?

ముత్తరాజు సుబ్బారావు

వానాకాలపు ముసురులో ఊరు తోగుతున్నది. చీకటి చిర్రవీగుతూ హోరుగాలికి వీధిదీపాల దగ్గర వూగుతున్నది. తెనాలి స్టేషన్ రోడ్డులో తీరమంతటా దాకా పేళ్ళు, అందులో అరడుగుల మనిషి ఆంథోని. చింకి కోటు. మొహిటి అంతం తిరుగబోతున్న ఆఫీసర్‌లా పెకరాని గుండెల్లో గుసగుసలు వినబోయే ఫ్రీలా తడబడుతూ అడుగులు వేసుకుంటూ అతను.

అడుగులేని కేన్వాస్ బూటుక్రింద గులకరాళ్ళు కలుక్కుమంది. వర్షపు రోజుల్లో వెనిస్ వీధులను గుర్తుతెచ్చే తెనాలి. కాశ్మీరంలో కూడా ఇంతేనేమో అనుకున్నాడు ఆ రెండింటినీ చూడని ఆంథోని.

అర్ధరాత్రప్పుడు వంతు చివరల చీకటి చీలికల్లో పచ్చంగ గడుపుకునేందుకు కారట్లాడే కారల కోసం తోడుగావున్న రెండు కుక్క పిల్లలు చలి సిగా ఒకదాన్నొకటి వెంటాడుతూ ఆడుకుంటూ కాలికిందికి దూరబోయి భయపడి తప్పుకున్నాయి.

ఆంథోని చేతిలో రేకుడబ్బా. అందులో రెండు పళ్ళని అరకుళ్ళిన అరటిపళ్ళూ, వాడుగు పేరు తెలియని బీడీముక్కలూ, పది పైసలూ, అగ్గిపెట్టె మందు అట్టముక్క — అన్నీ నీళ్ళపాలు

"ఛీ"

ఎవరిని కోప్పడాలో తెలియక చివరకు ఆకాశం వంక చూసి అన్నాడు ఆంథోని.

అతనికి బాగా పరిచయమూ అచ్చి వచ్చిన సణుపులో నానుతున్నది ఆకాశం. ప్రతిధ్వనించి ఉరుముతూ.

ఎదురుగా ఒకటవ నెంబరు ప్లాట్‌ఫారం పైన రైలు. ఆశ మెరిసింది.

అమ్మ వడిలోకి ఎక్కబోయే పసిపాపలా సంతృప్తుడైనాడు.

వచ్చావా తల్లీ ... ఇంకా రాలేదేమో అనుకున్నాను. నీ వళ్ళో పడుకునే నా హాయి ఆ పేడ మీద పడుక్కునే వారికి తెలీదు పాపం,"

ఆరైలు అంతిమకోసమే వస్తున్నదనే అహంతో అనేశాడు.

చలిగాలి చెవుల్లో కొరుకుతుంటున్నది కోటు పట్టింది.

విసురుగా కొట్టుకుపోతుంది తప్ప అంతా చీకటి. రెండు కమ్మీలు విరిగి బోర్లా పడిన గాల్లో అవతలే ఒదులేని పొరలుగా ఏర్పరచుకున్న కటకటాల్లో గేటుగుండా వగంచుకుని, వగంచని దూరబడ్డాడు.

ప్లాటుఫారం నియాన్ లైట్ల విర్బాసమ్యంగా వుంది. అందుకనే వర్షాకాలం అంటే ప్రీతి. అనుకోని ఏకాంతం దిగులు జారిపి పెద్దగా గొణుక్కున్నా వినుకునేవాళ్ళు తప్పకనే వుండరు.

చిన్నప్పుడు తను చూసిన హరిశ్చంద్రలో సుబ్బారావు పాడినట్లు పాడబోయి దగ్గుతెర వచ్చి ఉక్కిరిబిక్కిరైనాడు:

నీళ్ళతో తడిసి ఉబ్బిన బీడీలు పీల్చ పిండి విసిరిపారవేసి, అరటిపళ్ళతొని పంపు దగ్గర ఎవ్వరూ లేరుగనుక దర్జాగా స్వయంగా వంగి స్వహస్తం పెదవుల క్రింద అనించి నీళ్ళు తాగాడు. ఎవరేనా వుంటే అథాన్స్ లేదు. దూరంగా పిల ఇచ్చే తెల్లగ్లాసులో పెట్టి ఎవరైనా పోయాలి. అదీ గ్యారంటీ లేదు. తాగకుండా మాటలో తప్పి తగిలెయ్యాగలరు. ప్రేవులు పెద్దగా అరిచాయి.

"అమ్మయ్య తిరుగు జవాబు వచ్చింది"

ఇక రైట్ అనుకున్నాడు. ఒకప్పుడు దైవం జేసిన హనుమంతు

చాలా కాలం అంటే కనీసం పదేళ్ళ కూడా లేదు. క్రితం ఈ ఆంథోని ఒక హనుమంతు అనే దైవం. కామమ్మ కొడుకు. రంగమ్మగా వుండి తర్వాత రంగమణిగా మారిన ఒకామె మొగుడు.

పైలా పచ్చీసుగా ఉండి చేతులా కాళ్ళా జవిరి సంపాదించినవాడే మరి!

కాని యిప్పుడు ఆ చేతుల్లో ఒకదానికి ముని వేళ్లలేవు. అది ఎడమచెయ్యి. ఒక కాలికి మడిమ సగం లేదు. గుంట పడింది. అదీ ఎడమదే. పడుపుగిత్తెల గుసగుసలు విని చెవులు చిక్కిపోయినాయి. అందులో కుడిది మరీ లేకపోతున్నది. వయసుకు తెలవలపు వాసనచూచి చూచిముక్కు మరీ ముడుచుకు వచ్చింది.

ఇక హనుమంతు ఏమిటో అందరకూ తెలుసు అతను మనవాడే... మనిషి. ఈ పరి నామం పొడలుదేరగానే తన్ని తగివేసి దూసుకుపోయింది. రంగమ్మ "రంగీ" అనుకుంటాడు తను, ఆరేళ్ళుగా లేదు వూరు కాదంటే అస్పత్రి వాళ్ళు జలపంతంగా సేవచేయ దలిచారు, కాని లాభం లేకపోయింది.

హనుమంతు ఆంథోని అయినా, మతం మారినా దేవుడు మారినా, కాష్టం విస్తరించినా ప్రపంచం మారినా తను ఓడిపోలేదు. జబ్బు గెలిచింది. అన్నీ పోయినా ఆ గుండెల్లో చిక్కుకుపోయిన రంగి. దాని పైన ప్రేమమాత్రం పూరుతూ ఉబుకుతూనే వున్నది.

మూడేళ్ల క్రితం ఒకసారి సరిగ్గా అదే ప్లాట్ ఫారంపైన అది కనిపించింది. మాంచి ఎత్తు పట్టుచీర కట్టుకుని వాలుజడ వేసుకొని వస్తున్నా

జాల రెండు తురుముకుని చెటచెట చెప్పులు వేసుకుని నడుస్తూ కనిపించింది.

గుండెలవిసి పోయాయి. దానికంటబడకుండా మరుగు దొడ్డి చాటునక్కి ఎలాగో బయటబడ్డ సంగతి గుర్తువచ్చింది. దానికి కనిపించకుండా దాచ్చి మూడ్డంలో వున్న ఆనందం. అదీ ఒక దాన్నే మళ్ళీ తగల్లేదు.

రంగినిగూర్చి ఇక ఆలోచింప కూడదనుకొని మెల్లగా ఒక చీకటిపెట్టె వెదికి దూరబడాడు హనుమంతు. తన ఇల్లులా, అమ్మ ఒడిలా హాయినిచ్చే ఆ పెట్టె ఒక్కరోజు రాకపోతే ఎంతో దిగులు.

ఒక మూలకు ఒదిగాడు.

రెండో ఆట వదిలిందాకా సహజంగా ఎవరూ రారు. అందాకా తనే రాజు. అప్పుడప్పుడు ఒకరూ అరా వచ్చి తొంగిచూచి పెద్ద లైట్లో లైటు తగలడలేదు అని తిట్టుకుంటూ ముందుకు వెళ్ళిపోతున్నారు. "పిచ్చినన్నాసుయ్ చీకటంటే ఎందుకో భయం. అమ్మ కడుపులో వున్నప్పుడు వీళ్ళు అందులోనేగా నానింది." అనుకుని మగత నిద్రలోనే నవ్వుకుంటున్నాడు హనుమంతు.

లైట్లు లైటు పెట్టెల్లో సహజంగా ఏముంటు వుంటవో తెలియని జాజమ్మలు, కునికున్నవాడు కష్టపడకుండా బ్రతకాలిగాని,గవర్నరైనా చేసేది కూలేగా? సత్యం తెలుసుకున్న కొందరు పెద్దలు ఒళ్ళు అంతా వంచకుండా బ్రతుకుతారు స్వంతంగా... తలవంచని నోటితో బ్రతికే బిచ్చపతి, మునివేళ్ళ పండుని శ్లేష్ముక్కలు లాఘవంగా తిప్పి బొత్తులు బొత్తులు వదిలేసే దాతలూ వీళ్ళకంటే హాయిగానే బ్రతుకుతారా?

"నాకు పెళ్ళిలేవు" అనుకోకుండా వుండలేక పోయాడు చీకట్లో కనిపించని ఎడమచేయి మూసుకుంటూ.

ఈదురుగాలికి తలుపులు తోసుకువచ్చినప్పుడెల్లా ఓ దాకెడు వెలుతురు పెట్లోకి దూరబడుతున్నది. అక్కడక్కడా ఒకటీ అరా తెరచిన కిటికీల్లోంచి నిక్కినిక్కి చూస్తున్నది వెలుగు.

తలుపు ధబేల్లని తెరుచుకుని ఎవరో వచ్చి ఎదురుగా కూర్చున్నారు. ఉలికిపడి లేచి కూచున్నాడు హనుమంతు.

ఏడుపో నవ్వో అర్థం గాకుండా వుంది. జాకెట్, తెల్లచీర, తలనిండా బండెడు చామంతి పూలతో ఒక స్త్రీ. నిలువెల్లా తడిసింది కాబోలు, పైట చెరగుతో తల తుడుచుకుంటూ, తలుపు గడియపెట్టి కిటికీలోంచి ఒకసారి తొంగి చూసి మళ్ళీవచ్చి కూర్చుంది. ఈసారి ఆమెమీద ఒక దోసెడు వెలుతురు పడుతున్నది.

తటుక్కున కుచ్చెళ్ళు విదుల్చుకుని వొళ్ళోంచి రూపాయలకొద్దీ తీసికొని చూచి అమ్మయ్య అని గట్టిగా నిశ్వసించి మెల్లగా ఆ నోట్లను లెక్కపెడుతున్నది. ఒకటి జారి క్రింద బడింది. చీకట్లో కనిపించలేదు. వెతుక్కుంటూ తలుపు తెరిచింది. ఒక్క ఉదుటున లేచి, కాలుజారు మని షేమో పైకెత్తి తప్పుకుని ఒంచింది.

హనుమంతుకు మళ్ళీ వెలుతురు తప్పలేదు.

ఎక్కడుండో కాని కాగితం ముక్క తిరుగుతూ ఎగరబోయింది బయటికి. ఎడంచేయి తటుక్కున దానిపైన వుంచి అందుకున్నాడు హనుమంతు.

ఆమె చూచింది

రెండురూపాయల నోటును. దానిపైన వున్న హనుమంతు మునివేళ్ళులేని చేతిని దాని వెనక వున్న హనుమంతు ముడుచుకుపోయిన ముక్కు. దాని వెనకాల చిక్కుకుపోయిన చెవుల పైన చింకిరి జుట్టు.

"అయ్యబాబోయ్ అని అరచి ఒక్కదూకు దూకింది ప్లాట్ ఫారం మీదికి.

తప్పిపోయినంత పనైంది. కాని హనుమంతు బాధలేదు. "అమ్మా యిదిగోనోటు" అన్నాడు జాలిగా, జాలిగా.

తీసుకుని నిబ్బరంగా వుంటుకో అక్కో అని చెప్పివెళ్ళిపోయింది.

పాపం ఆమె ఎంతకష్టపడి సంపాయించిందో ఈ వర్షపు రాత్రిలో. తను తాకాడని భయంతో వదలి పారిపోయింది.

ప్రస్తుతం రంగికూడా ఇట్లానే బ్రతుకుతున్నది. "రంగి దొంగముండ పెద్దగానే అన్నాడు హనుమంతు. నోటును. గలగల చిటికెలువేసి చింకి కోటులో దాచుకొని మళ్ళీ కునికేందుకు ఒంగేడు పాపం హనుమంతు. ఇప్పట్లో రెండు రూపాయలు హనుమంతుకు లభించటం ఆశ్చర్యపడవలసినదే. అయినా ఆనందించలేదు. కనీసం గొంతెత్తి అమ్మా అయ్యా అనికూడా అనకుండా తిరిపె మడక్కుండా అయాచితంగా వచ్చింది. అసహ్యం వేసింది. కష్టపడకుండా వచ్చింది. గుండెల దగ్గరచేరి తేలుపిల్లలా జలజల్లాడినట్లైంది. జలదరించింది వళ్ళు.

అయినా అదెందుకు వచ్చిందోలే. దైవాజ్ఞ లేంది చీమ చిటుక్కు మనదనే భావం మనసులో నుండి మళ్ళీ కునుకు తీశాడు.

మళ్ళీ తలుపు తెరుచుకుంటూనే ఉంది,మూసుకుంటూనే వుంది. ఈసారి ఆరు నూరైనా అతను లేవదలుచుకోలేదు. లేవనూలేదు.

ఉన్నట్లుండి "కెవ్వున కేక" ఉలికి పడ్డాడు హనుమంతు.

ఎవరో పసికూన కాబోలు ఏడుస్తున్నది, ఎంత సేపటికీ ఆగలేదు.

"ఎవరు తల్లీ, ముద్దు నిద్దర పంటివాడు నోరెండేట్లు ఏడుస్తూ వుంటే" గదమాయించాడు. ఉలుకూ పలుకూ లేదు.

"ఇది కన్నతల్లి కాదుగాబోలు" అనిపించింది.

"ఓయమ్మోయ్ ఎవరుతల్లీ అక్కడ" అరిచాడు.



"అజంతా చిత్రం"

ఇడుకుల కుమారస్వామి, కొత్తపల్లి.

సమాధానంలేదు. ఈసారి కోపమూ విసుగూ కలిసి వూపివేశాయి హనుమంతును. కుంటుకుంటూలేచి పెట్టెంతా గాలించాడు ఎక్కడో ఏడుపు అది.

"అదే బెంచీ క్రింద పసిపాప" పెట్టె నిర్మానుష్యంగా వుంది. దిగి చూశాడు. అది అంటే మరుగుదొడ్డి ముందే తను పడుం వాల్చింది. తనముదాటి ఎవ్వరూ లోనికి పోలేదు.

ఏమిటీ దారుణం?

కొంత్రకళ్ళలో పసిపాప. విలవిల్లాడి పోతున్నది. దిగి ప్లాటుఫారం చివరిదాకా వడిచి చూశాడు. ఒకవైపు ఎవరూ లేరు. ఎక్కడిదో ఓ కుక్కలోపలికి పోబోతున్నది. హృదయాన్ని గొంతంతా చించు

## పాప ఏమైంది

కుని అదిలించి కుంటికాలితో తడబడుతూ మళ్లీ పెట్లోకి ఎక్కాడు. కుక్క రొంచి వున్నది.

చలిగాలి మరింత ఎక్కువవుతున్నది. చినుకు తున్నది.

పాప గుక్కపెట్టింది. హనుమంతుకు తనపై తనే జాలి కలిగింది పాపం హనుమంతు. ఏం చేయగలడు తాను తాకకూడదు.

బిడ్డ గుక్కతిప్పుకోలేక గుండె చిక్కబట్టిం దేమో ఒక్కసారి మూలిగింది.

ఏడవటం తగ్గింది. రొప్పుతున్నది. తనమీదనే కోపం పుట్టింది. చావుమీద ఆసక్తి ఎపుడులేనిది గుండెల్లో ఒక్కసారి బద్దలైంది.

ఏ తల్లి... కాదు ఏ ముండ... ఏ రాక్షసి ముండదో ఈ పని ... ఛీ పాడు...

అంతే ఇక తిట్టలేక పోయాడు. శరీరంలో దాగిపోయిన మానవత్వం గుండెల్లో నిద్రాణమై వున్న మానవత్వం లేచి నిటారుగా నిలబడింది. ఆరడుగుల మనిషి హనుమంతులో

ఎర్రని పసికందు. ముఖంమీద కీపీడ పడు తున్నది. గుప్పిళ్ళు వూపుతూ కన్నతల్లిని బెదిరిస్తున్నట్లున్నాడు బొడ్డుకు చుట్టిన గుడ్డలో రక్తపు తడి ఆరనేలేదు.

పుట్టిన తర్వాత బహుశా అదే మొదటి ఏడు పేమో. పక్కలెగరేస్తూ తక్కిరి బిక్కిరై పోతున్నది.

హనుమంతు పాపను పొత్తిళ్లలో వత్తుగా పట్టుకుని గుండెలకు తగలకుండా ఎత్తుకు పెట్లోంచి ప్లాటిఫారం మీదికి అక్కడ్నుంచి కటకటాలగుండా రోడ్డు మీదికి - మళ్ళీ అదే వీధిలో నడుస్తున్నాడు.

ఎక్కడికో! బ్రిడ్జిపక్కన చివరి వీధిలో మలుపు దగ్గరగా ఒకమేడమీద ఒక ఇల్లాలుంది. దేవేంద్ర భోగం పాపం పిల్లల్లేరు. ఆమె పంచలో వుంచితే పాపంపాపను సాక్కుంటుంది. ఈ ఆలోచన హనుమంతుకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చింది. చీలమండలదాకా నదిరోడ్డుమీద నీళ్ల త్వరత్వరగా నడుస్తున్నాడు.

గుండెలకేదో చల్లగా తగిలింది. గుండెలని కాయి. ఒకసారిఆగి పొత్తిళ్లలో పాపను చూశాడు. పాప కరింతాడు, "నాపాప శరీరమేలాడు." గొణుక్కున్నాడు సంతృప్తిగా.

త్రోవలో ఆగి లైటువెలుతురులో పాప ముఖం చూడాలనిపించింది. ఆగాడు. పాపముఖాన సగం వరకూ గుడ్డవుంది. దిగులు పుట్టింది. పోనీలే అనుకుని అడుగులు ముందుకు వేస్తున్నాడు. పెడవడి ఎడమకాలు ఎదురుతిరుగుతుంది.

పరుగుతీయాలంటే చేతకాదు. వెడితే; అంతలవే అతిభయంకరమైంది. పొత్తిళ్ళలో పాప వడిపోతుంది. ఏడుపు మానింది పాప. బహుశా ఏమైనా కాలేదుగదా! ఈ పెదవాలోచనలు అతి తల కాదుకుండా మనుకున్నాడేమో లైటు దగ్గరకి నడిచాడు. మళ్ళీఆగాడు. ఇంతకీ అలాగుగా గుడ్డ వళ్ళంతా చుట్టుకుని వుంది.

ఏమైతేనేం! మనిషి. పరీక్షగా చూశాడు. రొమ్ములపైన గుడ్డ లేస్తూ పడుతూ వుంది. అమ్మయ్య అనిపించింది. ఆశ మోములుదేరింది.

రెండడుగులు వేస్తే ఇక బ్రిడ్జి.

అంతే ఎదురుగా నల్లని లాంగ్ కోట్లలో ఒక చేతిలో బ్యాటరీ లైటు ఒక చేతిలో లాఠీలు టార్చ్ వెలిగించుకుని నలుగురు యమభటుల్లాంటి రక్షకభటులు.

అంతే ఆతర్వాత జరిగిన దాని సర్వ్యప పానం అందరూ వూహించగలిగిందే. జరిగేదే. పాపం హనుమంతుకు మళ్ళీ కన్పించలేదు. నాలుగైదు రోజులు నానాబాధ పడ్డ తర్వాత ఒకరోజు ఆ నలుగురు భటుల్లో ఒకరు పాప సంగతి చూచాయగా చెప్పారు ఎవరో ఎత్తుకు పోయారని. తర్వాత ఒక పదిహేను రోజులకు హనుమంతుకు చక్కని కోరిక తీరింది.

శిశు హత్యా ప్రయత్నానికి శిక్ష పడింది. ఎక్కడికో తీసుకు వెళ్ళంటే పాప ఏమైనదో అడుగుదామనుకుంటే ఆరోజు పోలీసుల్లో హనుమంతుకు ఎవ్వరూ కనిపించలేదు.

## పారిపోయే మామ

ఓ మామయ్యా!
బం
గారి మామయ్యా!
ఓరచూపు సారించి పారిపోకయ్యా.

రేతిరనక పగలనకా
జాతరయిన బ్రతుకులోనె
ఆటాడుపు నా పిలుపు;
అందుకోవయ్యా.

ముద్దు ముచ్చటైన లేదులేవోయీ
ఎంత
పెద్దమనిషివై పోయి నావోయీ!
ఓ మామయ్యా...

దిగుడు బావి నీళ్ళవార,
ఎగుడు దిగుడు మెట్లదారి,
ఆడుతోడు లేనికాడ
అలిసిపోతిరా.

కడవనెత్తిపో బుజాన రావోయీ.
ఏమి
కండ కరిగిపోదు, బింకులేలోయీ?
ఓ మామయ్యా...

పండిన మా దోసచేను
పసులుమేసి పోతున్నయి;
మాయదారి పోట్లగిత్త
మలపలేమురా.

ఒక్కసారి నే యదలి పోవోయీ.
మంచి
రెక్కవిరి గలోడివన్న పేరోయి.
ఓ మామయ్యా...

చేనుగట్టు కోతకెళ్ళి,
వానజల్లు కొట్టి కొట్టి,
విదర మాను నీడక్రింద
నిలిచిపోతిరా.

మొగలిదొంత మలుపు జేర్చిపోవోయీ.
తడిసి
ముక్క మొలిచిపోవుగాని రావోయీ
ఓ మామయ్యా...

మనసిచ్చి, మాటిచ్చి,
మతులు విరిచి ఎల్లకంటి
మగరాజుకు నగుబాటగు
మౌనమేమురా.

కన్నెవలపు దోచుకొంట కాదోయీ
చిరికి
వెన్నతీసి దాచుకొంట మేలోయీ
ఓ మామయ్యా...

కొనకళ్ళ వెంకటరత్నం